# జీవనభారం

మనిషివై పుట్టి నీ స్వశక్తితో ప్రపంచకంలో బ్రతకగలవా? బ్రతుకగల ధైర్యముంటే పుట్టు లేకుంటే మానీ. మనిషిజన్మ యెత్తి మళ్లా పతనమవడం బాగుండదు అని గోపాలం పుట్టినప్పుడు దైవసన్నిభు లెవరూ హెచ్చరించలేదు గనకే భూలోకంలో మనిషై భారవహమయిన సంసార యాతనల్లో నలిగి పతనమయేడు.

రామగోపాలం సమర్థుడైన వ్యక్తి అని నలుగురూ అనుకున్న ఎన్నో సమయాలున్నాయి. కానైతే అతని అదృష్టరేఖ అతని సమర్థతని బయటకు తేలేదు.

రామగోపాలం ఎలాగో చదువుకున్నాడు. చదువు పూర్తయేసరికి మాత్రం చేతిలో ఎర్రని ఏగాని లేదు. చిన్నప్పటి నుండి చాలామందికివలె రామగోపాలానికి పెద్దపెద్ద ఆశయా లేవీ లేవు. సుఖజీవితమే అతడి పరమాశయం. అందుకు డబ్బు కావాలి. ఆలోచించేడు. ప్రయత్నించేడు. కాళ్ళరిగి పోయేట్టు తిరిగేడు. ఆశ్రయించేడు. బ్రతిమలాడేడు. కోమటి కొట్టువద్ద పద్దు వ్రాసేడు. సినీమా బుకింగులో టిక్కట్లమ్మేడు. ప్రైవేటు ట్యూషన్లు చెప్పేడు. ఆఖరుకు ఒక సుముహూర్తాన బేంకిగుమాస్తాగా కుదిరేడు.

నెలకో అరవైరూపాయల పైచిలుకు చేతబడుతూ వచ్చింది. అప్పటప్పటా హోటల్లో స్నేహితులయింటా భోజనం చేస్తూ కాలక్షేపం చేసేవాడల్లా ఒక చిన్న యిల్లు అద్దెకు తీసుకొని స్వయంపాకం ప్రారంభించేడు. వేళపట్టున యింత అన్నం తిని శుభ్రమయిన బట్ట వేసుకొనే స్థితి కలిగింది. యింటో సదుపాయంగా జరగటానికి విధవ అక్కను తీసుకువచ్చేడు. ఆవిడతో తమ్ముడొకడు చదువుకు వచ్చేడు.

కొన్నాళ్ళవరకూ జీవితం ఒక విధంగా సౌఖ్యవంతంగానే గడచింది. కాని ఆ తరువాత ఆ నవారూఢ యవ్వనునిలో ఏదో ఒక అజ్ఞాతశక్తి బయలుదేరి అంతరంగికంగా పీడిస్తోంది.

అప్పటప్పటా సంబంధాలు రాసాగేయి. బంధువుల యోగ్యాయోగ్య నిరూపణల్లో ఏర్చికూర్చిన ఒక కన్యకను పాణిగ్రహణం చేసుకున్నాడు.

ఇన్నాళ్లూ అలా గడిచిపోతూన్న బ్రతుకు హేమ కాపురానికి వచ్చిం తరువాత క్రమక్రమంగా నది సముద్రంవంక దారితీసింది.

చదువుకునేరోజుల్లో తనకు సహాయపడే దూరపు బంధువురాలొకామె తను పెండ్లి సంబంధాలు వెతుక్కుంటున్నాడని తెలిసి ఒకసారి అంది.

రామగోపాలం తొందరపడి సంసార భారం నెత్తిన వేసుకునే ముందు ఒక్క విషయం తెలుసుకో. సంసారం అంతా యింతా భారంకాదు. లోకమంతా నీనెత్తిన వుంటే ఎంతభారమో అంతభారం. నువ్వు పోషించే మనుష్యులే నిజంగా నీతలమీద కూర్చుంటే నువ్వు లేచి తిరగడానికి ఎంత

## "మసూనా"

కష్టపడతావో, ఎంతభారం అనిపిస్తుందో అంత భారంగానూ వుంటుంది సాధారణ సంసారికి. నీవయసూ నీ చక్కదనమూ సంసార సముద్రానికి అర్పితం చేసేముందు పై విషయంకూడా దృష్టిలో పెట్టుకో అంది—

కాని రామగోపాలం ఆవిడమాటలు వినిపించుకోలేదు. ఆమె అలా చెప్పడంలో అంతర్యం గ్రహించలేదు సరికదా ఎందుకలా అందనైనా ఆలోచించలేదు. కానీ ఒకనాటికి తెల్సింది.

హేమతో కూడా నలుగురు వ్యక్తుల చిన్న సంసారాన్ని గడుపుకొనివచ్చేసరికే తలక్రిందు అవవలసి రావడం రామగోపాలానికి విస్మయము, విచారము కల్గించేయి.

రోజూ రోజూ అనుకోని కొత్త అవసరాలు వచ్చేవి. వాటికోసం డబ్బు కావలసి వచ్చేది. ఒక నియమితవేతనం, కాలమూ కల రామగోపాలం, కాలం కాని కాలంలో అనియమితమైన అవసరాలు తీర్చుకోవలసి వచ్చేసరికి పెద్ద చికాకనిపించేది.

పదిహేనో తారీకు తరువాత దమ్మిడీ మిగల్చలేకపోయేవాడు. ఒకప్పుడు హేమ మిగిల్చిందనే సంశయమున్నా ఆమె సహాయనిరాకరణం చేసేది. నెలాఖరులో మళ్లా యథాతథంగా ఒడుదుడుకులు. బియ్యం కావాలి. బొగ్గులు, కాఫీగుండ కొనాలి. రోజువారీ కూర, పప్పు, ఉప్పు అవీ యివీ యేంటి ఎన్నెన్నో అవసరాలు క్షణక్షణానికి వస్తూండేవి.

ఒకమారు ఒక స్నేహితుడ్ని అప్పడుగుతాడు ఒకటో తారీకున తీర్చేస్తాడు. మరోసారి నెలాఖరు అవసరానికి మరో స్నేహితుని అడుగుతాడు. అలాగ్గా ఒకరు, యిద్దరు, ముగ్గురు ఆసరా అవుతారు. మళ్లా పర్యాయం మొదటమిత్రుడే. ఆ తరువాత రెండోమిత్రుడే. పిమ్మట మూడోమిత్రుడు యిలా తన అవసరాలను అంచీలమీద ఆ ముగ్గురు నలుగురి మిత్రుల మట్టూతిప్పవలసిందే. కొత్తవారెక్కడ కుదురుతారు? ఎవరిస్తారు? అంచేత ఈ సహాయచక్రం పాతపడిపోయింతరువాత రామగోపాలానికి పరపతి సన్నగిల్లిపోయింది. నెలలు, సంవత్సరాలు యీ సహాయచక్రం గరులు అరిగిపోయేయి. క్రొత్తది మార్చ వీలుండేది కాదు.

ఇంటో అందరికీ బట్ట, తిండి, చదువు వినోదం యింకా వున్న అవసరాలు తనే తీర్చాలి తన ఒక్కని సంపాదనే యింత మందిని సుఖపెట్టితీరాలి. తప్పకొని స్వేచ్ఛగా తిరిగే అవకాశం మృగ్యం. యింట్లో ప్రతివారూ బాధ్యతల్ని సమంగా

(45-వ పేజీ చూడండి)

కుష్ఠు ★ బొల్లి
వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స, క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.

# జీవనభారం

(22-వ పేజీ తరువాయి)

పంచుకుంటే యింత కష్టంగా వుండేది కాదు. కాని అది అవార్యం.

రామగోపాలం దినదిన ప్రవర్ధమానమౌతున్న కుటుంబబాధ్యతలు, అవసరాలు చూస్తూ వూహిస్తూ బెంగపెట్టుకున్నాడో, అసహ్యించుకున్నాడో, కోపగించి ఎదురొడ్డదలిచేడో ఏ మహా కార్యాంతరంలో లీనమయ్యేడో కాని అకస్మాత్తుగా అంతర్హితుడై జాడ తెలియని ఏ ప్రదేశానికో చేరుకున్నాడు—

రెండేళ్ళుగా పీడించుకు తింటూ వచ్చిన భార్య ఏడుస్తూ మొత్తుకుంటూ, శాపనార్థాలు పెడుతూ పుట్టింటి దారి పట్టింది. తమ్ముడు వారాలకు కుదిరి ఎలాగో చదువుకోసాగాడు. విధవ అక్కా స్వగ్రామం చేరుకుంది. యిందరూ వెళ్ళిన సంగతి సందర్భాలు అందరూ ఎరుగుదురు. రామగోపాలం మాత్రం ఎందుకు ఎక్కడికి ఇంత నిర్హేతుకంగా వెళ్ళిపోయింది ఎవరికీ సరిగా బోధపడలేదు. తలోవిధంగా భావన చేసికొని సమాధానపడ్డారు. అంతే—

ఏడాది తరువాత రామగోపాలం చనువు కుండే రోజుల మట్టరికొన్ని మళ్లా కలుపుకొని ఆమె యింట్లో బైరాయించేసే సంగతి బయటపడింది.

త్రిదశవర్ష వయస్విని, విగతభర్తృకయైన విశాలాక్షి, సతీపరిత్యాగియైన పంచవింశద్వర్షవయస్కుడైన రామగోపాలానికి ఆశ్రయమిచ్చింది. కడుపునిండా తిండి చక్కని బట్ట, చదువుకు నెంగుకు కావలసిన పుస్తకాలు, వినోదకాలక్షేపానికైన ధనం యిస్తూ, ఇల్లుయిల్లాలు అన్నీ తనై తగిన వుపచారాలు చేస్తూ తనింట వుంచుకుంది.

లోకం అతన్ని దుమ్మెత్తిపోసింది అయితే తెలిసినవాళ్ళు, యింతో అంతో ప్రయోజకుడనదగిన రామగోపాలం ఎందుకిలా చేసేడు?

మనిషికి కావలసిన డబ్బు, చదువు, తిండి, బట్ట యిల్లు యిల్లాలు వీటికోసం రామగోపాలం పాటుపడ్డాడు. అయితే యీ అవసరాలు పొందగలగటం బహు తమాషా.

డబ్బుంటే మిగిలినవన్నీ వస్తాయి. చదువుంటే డబ్బు గడించవచ్చు. డబ్బుంటే తిండి బట్ట వస్తాయి. ఆ రెండూ వుంటే యిల్లు కుదురుతుంది. ఇల్లు జాతపడితే యిల్లాలి అవసరం కలుగుతుంది. యివన్నీ సంప్రాప్తమయేయి అనేసరికి డబ్బు గొక్కట మవుతుంది. డబ్బుకి యిబ్బందరాగానే తిండి బట్టల్లో లోపం యేర్పడుతుంది. అప్పుడు యిల్లు యిల్లాలు చిన్నబోతాయి. అవి చిన్నబోతే వాటి యజమాని తిరస్కృతుడౌతాడు. యివన్నీ లభించడంకోసం చేసిన యత్నమంతా భంగపాటు చెందటం ప్రారంభిస్తుంది. ఆ జీవనభారానికి అంతూ పొంతూ వుండదు. రోజూ భారమే— మళ్లా తేలిక చేసుకోవడం— మళ్లా భారం— యిలా నిర్విరామమయిన యాతనల్లో జీవనం కృంగి కృశిస్తూంటుంది.

అయితే రామగోపాలం ఆఖరికి విశాలాక్షి దగ్గరకు పారిపోవలసి వచ్చింది. అతడా జీవితాన్ని యిష్టపడ్డాడు. అలగు మంచి ఆశయాలు కలవాడే ననుకోండి. గౌరవనీయుడు, సహృదయుడే అని తల్చండి. అలాంటి వ్యక్తి విశాలాక్షి పాదదగ్గ చారణ చక్రవర్తి అవవలసివచ్చిందెందుకో అని అతిగా ఆలోచించనక్కరలేదు. అతని జీవితచరిత్రకథనం మొదటినుంచి పరిశీలిస్తే బోధపడుతుంది.

జీవనభారానికి వెరచి తట్టుకోలేక తికమకలుపడేవారు యీ అనంత భువలయంలో కోటానుకోట్లున్నారు. వారందరూ యిలాగే అయిపోతున్నారా అంటే నే జవాబివ్వలేను. కొందరైనా యిలా అవుతున్నారని నేను ఘంటాపథంగా చెప్పన్నది మీరు కాదనలేరు. మీరూ నేను కూడా యింతే. ఎప్పుడైనా లొంగిపోవలసిరాకూడదా? అయితే అందుకు మనం బహుముఖయాతనల్లోపడి ముమ్మరంగా నలిగిపోతున్నా, సహనంతో జీవితాంతమూ శ్రమించవచ్చు — అటువంటప్పుడు మనం రామగోపాలంకంటే అట్టె గొప్పవాళ్ళమని మాత్రం విఱ్ఱవీగతేం — మనం తలలువంచుకుంటాం జీవనభారంతో — కాని అతనిలా బెంగపెట్టుకొని పారిపోము. మనం మనుష్యులం. అతడ్ని బహుశా పతనమయిన మనుష్యుడనాలేమో? అందుకు కారణం మనకూ తనకూ సంబంధించిన జీవనభారమే—

ముచ్చటైన త్రివర్ణ ముఖచిత్రము.. అనేక సినీమా చిత్రములు... చిత్ర విచిత్రకథలు మున్నగువాటితో ఆకర్షణీయంగా తయారై వెలువడింది —


## "రంజని"

* దీపావళి సంచిక * విడిసంచిక 0-6-0 మాత్రమే! ఏజంట్లు లేని అన్నిచోట్లా కావాలి! 25% కమీషన్ మినహాయించుకొని డబ్బు పంపితే కోరినన్ని కాపీలు పంపుదుము

Manager ; RANJANI,
Kachiguda, HYDERABAD. DN.


## నిజమైన స్విస్ వాచీలు

ఒక్కొక్కటి 10 యేండ్లు గ్యారంటీ.



No. 81 Size $10\frac{1}{2}$


4 జూయల్సు క్రోం రు 16 సుపీరియర్ రు 81
.. సెంటర్ సెకండ్ రు 20 రోల్డుగోల్డు రు 22
15 జూ॥ వాటర్ప్రూఫ్ రు 60 రోల్డుగోల్డు రు 70



No 82 Size $6\frac{3}{4}$

5 జూయల్సు క్రోం రు 30 రోల్డుగోల్డు రు 33
15 జూ॥ రోల్డుగోల్డు రు 45 సుపీరియర్ రు 48

for Gents & Ladies



No 83 Size $6\frac{3}{4}$

5 జూయల్సు క్రోం రు 22 రోల్డుగోల్డు రు 25
15 .. క్రోం రు 40 రోల్డుగోల్డు రు 48
జర్మన్ పాకెట్ వాచ్ రు 12 సుపీరియర్ రు 16



51 మాడల్ గోల్డుకాప్ రు 6 సుపీరియర్ రు
పోస్టేజి ప్యాకింగు రు 1/- అదనం.

MODELPENSUPPLIERS,
Post Box 6772, Calcutta-7.

## సువర్ణ మేహ వంగరాజీయం

బలహీనత, నడుమునొప్పులు, కీళ్ళనొప్పులు కాళ్లమంటలు, మూర్ఛ, నోటిపూత, రక్తపిత్తము, అతిమూత్రము, మధుమేహము, ధాతునష్టము, జీర్ణించిన గనేరియా, స్త్రీలశ్వేత, రక్తప్రదరములు మొ॥ సమస్తమేహములకు రామబాణము. తులం రు 12/- వి. పి. అ 14.

ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ-2.